# తాను మరణించి ఐదుగురు జీవితాలకు వెలుగు నిచ్చి ..!

- బ్రెయిన్ డెడ్ అయిన రమేష్ నుంచి అవయవాల సేకరణ
- కుటుంబాలలో వెలుగును నింపుతున్న అవయవ దానం పై అవగాహన: విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 20:**తాను మరణించి కూడా ఐదుగురు జీవితాల్లో చిరంజీవిలా జీవిస్తూ వారి కుటుంబాలలో కొత్త వెలుగులునింపిన రమేష్. తన కుటుంబానికి తీవ్ర దుఃఖాన్ని నింపిన వ్యక్తి మరో అయిదు కుటుంబాలకు మాత్రం సంతోషాన్ని పంచారు.. ఆ కుటుంబం మగ దిక్కును కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ ఇతరుల కుటుంబాల్లో నూతన వెలుగులు నింపాలని అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చి అందరి చేత అభినందనలు పొంది అమరజీవిగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే విశాఖ లోని ఎండాడకు చెందిన బొబ్బిలి రమేష్ (51) భార్య తన ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు..ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న రమేష్ ఈనెల 10 వ తేదీన తన ఇంటి పైనుంచి ప్రమాదవశాత్తు కిందకు పడిపోయాడు.తలలో తీవ్ర రక్తస్రావం జరగటంతో చికిత్స నిమిత్తం పలు ఆసుపత్రులను సందర్శించినప్పటికీ రక్తస్రావం నియంత్రణ లోకి రాలేదు. దీనితో ఈనెల 17వ తేదీన వెంకోజి పాలెం లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు.. అతనిని రక్షించేందుకు ఆస్పత్రి వైద్య బృందం తీవ్రంగా శ్రమించారు..అయినప్పటికీ ఆయన ఆరోగ్యం క్షీణించటంతో మంగళవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించారు..వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు మరియు బంధువులకు అవయవదానం గురించి అవగాహన కల్పించారు.వారు అంగీకారం తెలపటంతో ఈ సమాచారాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన రమేష్ అవయవాలను స్వీకరించేందుకు అనుమతులను జారీ చేశారు.. అనంతరం బ్రెయిన్ డెడ్ అయిన రమేష్ నుంచి లీవర్, కిడ్నీలు మరియు కార్నియా స్వీకరించారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి అవయవాలను పలు ఆసుపత్రులకు కేటాయించారు.ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. అవయవదానానికి ప్రోత్సహించిన వైద్య బృందానికి..ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు డాక్టర్ రాంబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు..



# ఆర్‌బిఎం పాఠశాల ఉన్నతీకరణ

విద్యార్థుల కల నెరవేర్చిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 20** :దక్షిణ నియోజకవర్గంలోని ఆర్‌బిఎం పాఠశాల ఉన్నత పాఠశాలగా అధికరణం చెంది, శిలాఫలకం ఆవిష్కరణతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటి పర్యావర ణ పరిరక్షణకు సంకేతం ఇచ్చారు.

ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూవిద్యార్థులు ఇకపై మరో పాఠశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. 10వ తరగతి వరకు అదే ఆర్‌బిఎం స్కూల్‌లోనే చదువుకునే సౌకర్యం కల్పించాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎనిమిదో తరగతి వరకు మాత్రమే నడిచే ఈ పాఠశాలలో, ఉన్నత పాఠశాల స్థాయి తరగతులు ప్రారంభం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తమైంది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ లక్ష్యం మెరుగైన, నాణ్యమైన విద్య. ప్రభు త్వ పాఠశాలలను ప్రైవేట్ స్కూళ్లకు ఏమా త్రం తీసిపోని స్థాయికి తీసుకెళ్తాం. ఆర్‌బిఎం ఉన్నత పాఠశాల ఏర్పాటుతో దక్షిణ నియో జకవర్గంలో విద్యావ్యవస్థ మరింత బలోపే తం అవుతుంది అని తెలిపారు.

కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, ప్రభాకర్ మాస్టర్, ఎంఈఓ పైడప్ప నాయుడు, పుష్య రాగిణి, స్కూల్ కమిటీ చైర్మన్ నాగమణి, స్టేట్ డైరెక్టర్ రూప, స్థానిక నాయకులు గాయత్రి, మహేష్, వార్డు పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్, కార్పొరేటర్ బిపిన్ సహా పలువురు పాల్గొన్నారు.

స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఉన్నత పాఠశాల స్థాపనలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# కంబాలకొండలో కార్తీక వన సమారాధనకు మంచి స్పందన

పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం: జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 20 :** సంప్రదాయ ఆధ్యాత్మిక విలువలను ప్రకృతి సన్నిహితంలో అనుభూతి చేసే కార్తీక వన సమారాధన ప్రజల్లో పర్యావరణం పట్ల అవగాహన పెంచుతుందని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ పేర్కొన్నారు. కంబాలకొండ అటవీ ప్రాంతంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో గురువారం పాల్గొన్న ఆయన కార్యక్రమాన్ని సందర్శించి పలువురు అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

కలెక్టర్ మాట్లాడుతూ%ొ% ప్రకృతి రక్షణ, వన్యప్రా ణుల సంరక్షణ, పచ్చదనం విస్తరణలో ప్రభు త్వంతో పాటు ప్రజలు కూడా చురుకైన పాత్ర వహించాలని కోరారు. కార్తీక వన సమారాధన వలన ఆధ్యాత్మికత, సాంప్రదాయం, సామాజిక విలువలతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడే అంశాలు ఉన్నాయని చెప్పారు. తరు వాత నగర వనం, కంబాలకొండ వాచ్ టవర్, కెనోపీ వాక్ వద్ద జరుగుతున్న ఏకో టూరిజం అభివృద్ధి పనులను సమీక్షించారు.పర్యావరణ అవగాహన పెంపొందించడంలో ఏకో టూరిజం కీలకంగా పనిచేస్తోంది. ప్రకృతి ఆధారిత వినోదా న్ని అందించడంతో పాటు వన్యప్రాణుల నివాస ప్రదేశాల సంరక్షణకు దోహదపడుతోంది" అని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో కలెక్టర్, అటవీ అధికారులు పాల్గొన్నారు. అటవీ శాఖకు సేవలందిస్తున్న అధికారులకు మెమెంటోలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ మహమ్మద్ దివాన్ మైదిన్, జిల్లా అటవీ అధికారి మంగమ్మ, ఉప విభాగ అటవీ అధికారి వాణి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య విద్య రంగాన్ని ప్రభుత్వమే నడిపించాలనే ప్రజాగళం వినిపించే ఉద్యమం

- మెడికల్ కళాశాలల ప్రవేటికరణకు వ్యతిరేకంగా చేసిన సంతకాల పత్రాలను వైసీపీ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ కు సమర్పణ.
- ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 20.**విద్య వైద్య రంగాన్ని ప్రభుత్వామే బలోపేతం చేసి నడిపించాలనే ప్రజాగళం వినిపించు ఉద్యమమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అని ముంచంగిపుట్టు మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల ప్రజల నుంచి సేకరించిన మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా 9వేల సంతకాలతో కూడిన పత్రాలను వైసీపీ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ రేగం చాణక్య కు అరకువ్యాలీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కారణంగా సాధారణ ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనను వ్యక్తం వ్యక్తం చేస్తూ, వైద్య విద్య రంగాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో బలపడాలని ప్రజల గళాన్ని వినిపించే ఉద్యమమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆరోగ్య సేవలు ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలని, ప్రజల అభిప్రాయాన్ని ప్రతీ ఇంటి నుంచి సేకరించి 9వేల సంతకాల రూపంలో అధికారులకు అందించడం మా బాధ్యతగా భావించామని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రజల అభిప్రాయాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సాదిక్ జన్మదిన వేడుకల్లో కుట్టు మిషన్ల పంపిణీ





**విశాఖ పెన్ పవర్ నవంబర్ 20:** 39 వ వార్డు సాధిఖానాలో స్థానిక కార్పొరేటర్ సాదిక్ జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం , వాటర్ కేన్ లు పంపిణీ మరియు కుట్టు మిషన్ లను అందజేశారు. కేక్ కటింగ్ అనంతరం శాలువా వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సాధిక్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజలందరూ కూడా సేవ చేసినటువంటి వారిని గుర్తుంచుకునే విధంగా ఉండాలని తెలిపారు .కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీ రెహమాన్ , జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి , స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నవంబర్ 30లోగా జర్నలిస్టులు అక్రిడేషన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 20** :2026–27 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడేషన్ మంజూరు ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా నవంబర్ 30లోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జిల్లా సమాచార %డ% పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె. సదారావు సూచించారు.అక్రిడేషన్‌కు దరఖాస్తు చేసుకునే ముందు ప్రతీ జర్నలిస్టు మీడియా రిలేషన్.ఏపీ. జిఓవి .ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి, రిజిస్ట్రేషన్" విభాగంలో తమ వ్యక్తిగత వివరాలను పూర్తి చేయాల్సి ఉంటుం దని తెలిపారు. వ్యక్తిగత రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం, తాము పనిచేస్తున్న మీడియా సంస్థకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలను అప్లోడ్ చేయడం తప్పనిసరి.

ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 30వ తేదీలోగా పూర్తిచేయాలని, ఆలస్యం చేయకుండా వెంటనే రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని సూచించారు.

అక్రిడేషన్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పూరించి, దాని కాపీని తప్పనిసరిగా జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సమర్పించాలనీ చెప్పారు.ఎంపానల్ చేయబడని స్థానిక పత్రికలు తమకు సంబంధించిన అవసరమైన డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్‌లో సేవ్ చేసి, వాటి జిరాక్స్ ప్రతులతో కలిసి డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.అక్రిడేషన్ పొందదలచిన మీడియా ప్రతినిధులు ఈ గడువును గమనించి తక్షణమే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని శాఖ స్పష్టం చేసింది.

# కోటి సంతకాల సేకరణకు విశేషస్పందన



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 20:** కూటమి ప్రభుత్వ పాలనను ఎండగడుతూ,,కోటి సంతకాల సేకరణతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియపరుస్తూ రాబోయే జగనన్న పాలనను ప్రజలకు వివరిస్తూ కొనసాగుతున్న సంతకాల శాఖలకు విశేష స్పందన లభిస్తుందని పదో వార్డ్ అధ్యక్షులు పతివాడ కనకరాజు అన్నారు. గురువారం 75 వ బూత్ సుందర్ నగర్ లో బూత్ కన్వీనర్లు గంగుల ఆనందబాబు,ఎమ్ భగవతి. రావు,కె.నర్సింగరావు లతో కలసి గడప గడపకు వెళ్ళి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం తెలిపే కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్ మరియు పలువురు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ వెంకట రమేష్

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 20** : జీవీఎంసీ 89వ వార్డు, గోపాలపట్నం, చంద్రనగర్, ఎల్లపవానిపాలెం, పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. మొత్తం రూ.19.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలకు వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ దాడి వెంకట రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దాడి రమేష్ మాట్లాడుతూ ప్రాంతంలోని ప్రజల దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి, కాలువల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణం వంటి పలు పనులను ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తగ్గడంతో పాటు, రహదారి రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగవుతుందని చెప్పారు. ప్రధాన అభివృద్ధి పనులు..ఎల్లపవానిపాలెం పరిధిలో కాలువల నిర్మాణం, చంద్రనగర్‌లో సిసి రోడ్ల నిర్మాణం, ఈ పరిసరాల్లో



డ్రైనేజ్ మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు మంచి సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనులకు స్వాగతం పలికారు. ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని



కార్పొరేటర్ రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం పిఎసిఎస్ చైర్మన్, వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయకుమార్, స్థానిక బిల్డర్ బొడ్డేటి అప్పారావు, కోరుబిల్లి నర్సింగరావు, ఎం రామారావు, అప్పలరాజు, గణేష్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

